





# కరపత్రం

SINCE 2014

బుధవారం ఏప్రిల్ 02 2025 | సంపుటి :0 | సంచిక : 170 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4









## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం..
## మంత్రులతో చర్చించిన సీఎం రేవంత్‌రెడ్డి

- కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్కతో సమీక్ష సమావేశం
- 400 ఎకరాల భూమి రాష్ట్ర ప్రభుత్వానిదేనని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి స్పష్టం
- హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పోరాడి భూములపై హక్కులు దక్కించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ఈ భూమిలో ఒక్క అంగుళం కూడా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించినదికాదని మంత్రి ప్రకటన

హైదరాబాద్: కంచ గచ్చిబౌలి పరిధిలోని భూముల వ్యవహారం, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ)లో ఆందోళనలు, తాజా పరిణామాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. ప్రస్తుత పరిస్థితులపై అందుబాటులో ఉన్న మంత్రులతో సీఎం చర్చించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్కతో సీఎం సమీక్షించారు. ఈ అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, పొంగులేటి సాయంత్రం మీడియాతో మాట్లాడే అవకాశం ఉంది.
రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని సర్వే నంబరు 25లో 400 ఎకరాలపై యాజమాన్య హక్కులు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానివేనని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు. దీనిపై హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో వేసిన వ్యాజ్యాలపై పోరాడి కాంగ్రెస్ ప్రభుత్వం హక్కులు దక్కించుకుందని పేర్కొన్నారు. ఈ భూమిలో ఒక్క అంగుళం కూడా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందినది లేదని పేర్కొన్నారు. ఈ భూమికి సంబంధించి సృష్టించే ఎటువంటి వివాదమైనా కోర్టు ధిక్కరణ కిందకే వస్తుందన్నారు. 2లో

## కాంగ్రెస్ అధిష్టానానికి సీనియర్ నేత జానారెడ్డి లేఖ

రంగారెడ్డి జిల్లా నాయకులకు కేబినెట్‌లో అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి



త్వరలోనే తెలంగాణ కేబినెట్ విస్తరణ ఉంటుందని వార్తలు వస్తున్న తరుణంలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కేబినెట్ విస్తరణలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన నేతలకు కేబినెట్‌లో ప్రాతినిథ్యం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ హైకమాండ్‌కు ఆ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి లేఖ రాశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌కు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఈ నిర్ణయంతో పార్టీకి, ప్రజలకు మేలు జరుగుతుందని తన లేఖలో ప్రస్తావించారు జానారెడ్డి. కేబినెట్ విస్తరణ అంశంపై ఉన్నట్టుండి జానారెడ్డి హైకమాండ్‌కు లేఖ రాయడం కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి కేబినెట్‌లో ప్రాతినిథ్యం లేకపోవడాన్ని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అనేకసార్లు బహిరంగంగానే ప్రస్తావించారు. ఈ కోటాలో తనకు కచ్చితంగా మంత్రి పదవి ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అయితే సామాజిక సమీకరణాల నేపథ్యంలో ఆయనకు చోటు దక్కుతుందా ? లేదా ? అన్నది సస్పెన్స్‌గా మారింది. 2లో

## చిలీని అంటార్కిటికాకు గేట్‌వేగా చూస్తున్నాం: ప్రధాని మోదీ



భారత పర్యటనకు విచ్చేసిన చిలీ అధ్యక్షుడితో ప్రధాని మోదీ చర్చలు జరిపారు. 2లో

## టారిఫ్ భయాలు..
### సెన్సెక్స్ 1400 పాయింట్లు పతనం



- దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి.
- సెన్సెక్స్ 1400 పాయింట్ల మేర పతనమైంది. 2లో

## హెచ్‌సీయూ వద్ద విద్యార్థుల ఆందోళన..
## పరిస్థితి ఉద్రిక్తం



కంచ గచ్చిబౌలి భూముల వివాదం నేపథ్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కంచ గచ్చిబౌలి భూములను పరిరక్షించాలంటూ పెద్ద ఎత్తున విద్యార్థులు ఆందోళనకు దిగారు. హెచ్‌సీయూ మెయిన్ గేట్ వద్దకు చేరుకుని నిరసన తెలుపుతున్నారు. 2లో

## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం


- పచ్చివడ్ల పంటను అమ్ముకోవద్దు
- తూకం, పేమెంట్‌లో ఎలాంటి మోసాలు లేకుండా చర్యలు
- వరి ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుదని, కాని కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్)లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సేర్ఫ్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పొన్నం ప్రభాకర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలో మొదటి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పోతారంలో ప్రారంభించుకున్నామన్నారు. పచ్చివడ్ల పేరుతో పంటల వద్ద అమ్ముకునే ప్రయత్నం చేయొద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. 2లో

## పేదల ఇండ్ల కూల్చివేతకు వెళ్లిన
# బుల్డోజర్లు

- మళ్లీ హెచ్‌సీయూ భూముల స్వాధీనానికి..
- రేవంత్‌ది బుల్డోజర్ల పాలన అనటానికి ఇదే నిదర్శనం
- ఎందుకు కాంగ్రెస్‌కు పాలన అప్పగించామని అన్నివర్గాల మనోవేదన
- కాంగ్రెస్ పాలన తీరుపై కటీఆర్ ఆగ్రహం


2లో

## విదేశీ యువతిపై అత్యాచారం
### దర్యాప్తు చేస్తున్న పోలీసులు



రాష్ట్రంలో అత్యాచారాలు బాగాపెరిగిపోతున్నాయి. ఏదోవిధంగా యువతులను నమ్మిస్తున్న యువకులు దారుణాలకు ఒడిగడుతున్నారు. మొన్న ఓ ఆలయానికి వెళ్లిన యువతిని సామూహిక అత్యాచారానికి పాల్పడిన విషయం తెలిసిందే. దానిని మరువకముందే హైదరాబాద్ శివారులో మరో ఘటన వెలుగులోకి వచ్చింది. ఆ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. 2లో

# రాజకీయాలు నాకు ఫుల్‌టైమ్ జాబ్ కాదు: యోగి ఆదిత్యనాథ్



తన రాజకీయ జీవితంపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ వారసత్వం గురించి మహారాష్ట్ర అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్వాదాలు జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తన రాజకీయ జీవితంపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. "నేను రాష్ట్రానికి ముఖ్యమంత్రిని. పార్టీ నన్ను యూపీ ప్రజల కోసం నియమించింది. అందుకే రాష్ట్రాభివృద్ధి కోసం పని చేస్తున్నాను. ఇక పాలిటిక్స్ నాకు ఫుల్‌టైమ్ జాబ్ కాదు. వాస్తవానికి నేను ఒక యోగిని' అని ఆయన పేర్కొన్నారు.

### మోదీ వారసత్వంపై చర్చ అనవసరం

ప్రతి పనికి ఒక కాలపరిమితి ఉంటుందని.. అదే విధంగా తన రాజకీయ జీవితానికి కూడా పరిమితి ఉంటుందని అన్నారు. జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో మట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భాజపా హైకమాండ్‌తో తనకు విభేదాలు ఉన్నాయని వస్తున్న వార్తలను యోగి ఖండించారు. తనకు పార్టీ ఇచ్చిన అవకాశం వల్లే ఇక్కడ కూర్చున్నానని.. పార్టీ పెద్దలతో విభేదాలు ఉంటే ముఖ్యమంత్రి స్థానంలో కొనసాగేవాడిని కాదని అన్నారు. ఎవరో ఒకరు తప్పుడు ప్రచారాలు చేస్తూనే ఉంటారని.. వాటిని తాను పట్టించుకోనని స్పష్టం చేశారు.ఆదివారం నాగ్‌పుర్‌లోని సంఘ్ ప్రధాన కార్యాలయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించడంపై శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్లలో ఎన్నడూ ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయానికి వెళ్లని ప్రధాని ఇప్పుడు వెళ్లడం వెనక ముఖ్యమైన కారణం ఉండొచ్చని అన్నారు. ఆయన పదవీవిరమణ చేయాలని యోచిస్తున్నారని.. తన రిటైర్మెంట్ ప్రణాళికల గురించి ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌తో చర్చలు జరపడానికే అక్కడికి వెళ్లి ఉంటారని అభిప్రాయం వ్యక్తంచేశారు. దేశ రాజకీయ నాయకత్వంలో ఆరెస్సెస్ మార్పు కోరుకొంటోందని, మోదీ వారసుడు మహారాష్ట్ర నుంచే వస్తాడని అన్నారు. ఆయన వ్యాఖ్యలను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కొట్టిపడేశారు. ఈ నేపథ్యంలో యోగి ఆదిత్యనాథ్ మాటలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## ఇళ్ల కూల్చివేతలు షాక్‌కు గురిచేశాయి:



## యూపీ ప్రభుత్వంపై సుప్రీం ఆగ్రహం

దిల్లీ: ఇళ్ల కూల్చివేతల అంశమై ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆ తీరు దిగ్భ్రాంతికరమని వ్యాఖ్యానించింది. బాధితులకు ఆశ్రయం పొందే హక్కు కూడా లేదా..? అని ప్రశ్నించింది ). అధికారులు కూల్చేసిన వేసిన ఇంటి బయట ఒక చిన్నారి ఏడుస్తూ ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడం గురించి న్యాయమూర్తి మాట్లాడుతూ.. ఇటువంటి దృశ్యాలు చూసి ప్రజల హృదయాలు కలత చెందుతున్నాయన్నారు."కూల్చివేతలు పూర్తిగా అమానవీయం. చట్టవిరుద్ధం. దేశంలో రూల్ ఆఫ్ లా ఒకటి ఉంది. ఈ తరహాలో నివాస భవనాల కూల్చివేత ఒక ఫ్యాషన్ కాకూడదు. బాధితులకు ఆరువారాల్లో రూ.10 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలి" అని ప్రయాగ్‌రాజ్ అభివృద్ధి సంస్థను ఆదేశించింది. ప్రయాగ్‌రాజ్‌లో చట్టప్రక్రియను పాటించకుండా కూల్చివేతలు చేపట్టడాన్ని గతంలోనూ సుప్రీం తీవ్రంగా స్పందించింది. ఇది తప్పుడు సంకేతాలను పంపుతోందని అసహనం వ్యక్తంచేసింది.2023లో పోలీస్ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్‌కు చెందిన భూమిగా భావించి, అందులోని నివాసాలను రాష్ట్ర ప్రభుత్వం తప్పుగా కూల్చివేసిందని బాధితులు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. వారిలో ఒక న్యాయవాది, ఒక ప్రొఫెసర్‌తో పాటు మరికొందరు ఆ బాధితులు ఉన్నారు. అయితే కూల్చివేతలకు సంబంధించి వారు వేసిన పిటిషన్లను గతంలో అలహాబాద్ హైకోర్టు తోసిపుచ్చింది. దాంతో వారు సుప్రీంను ఆశ్రయించారు.

## బాణసంచా కర్మాగారంలో పేలుడు.. 18కి చేరిన మృతులు

గుజరాత్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. బనస్కంతా జిల్లాలోని ఓ బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మృతుల సంఖ్య 18కి పెరగ్గా.. ఐదుగురికి గాయాలైనట్లు పోలీసులు వెల్లడించారు. శిథిలాల కింద మరికొందరు చిక్కుకున్నట్లు తెలుస్తోంది.దీసా పారిశ్రామిక ప్రాంతంలోని ఓ కర్మాగారం లో మంగళవారం ఉదయం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పేలుడు ధాటికి ఫ్యాక్టరీ పైకప్పు కూలిపోయింది. దీంతో పలువురు కార్మికులు, వారి కుటుంబసభ్యులు కూడా చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం గాలిస్తున్నారు. కొందరిని కాపాడి ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఫ్యాక్టరీ యజమాని ప్రస్తుతం పరారీలో ఉన్నారని, అతడి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

# చిలీని అంటార్కిటికాకు గేట్‌వేగా చూస్తున్నాం: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

చిలీని అంటార్కిటికాకు గేట్‌వేగా చూస్తున్నామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. భారత పర్యటనకు విచ్చేసిన చిలీ అధ్యక్షుడు గాబ్రియేల్ బోరిక్ తో ప్రధాని భేటీ అయ్యారు. ఆర్థిక, వాణిజ్య, సామాజిక రంగాలతో సహా వివిధ ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. అనంతరం మోదీ మాట్లాడుతూ..లాటిన్ అమెరికాలో చిలీ భారత్‌కు ఓ ముఖ్యమైన భాగస్వామి అని పేర్కొన్నారు. సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందంపై చర్చలు ప్రారంభించామని..వాటిని కొనసాగించాలన్నారు. ఆయుర్వేదం, సంప్రదాయ మెడిసిన్, వ్యవసాయ ఉత్పత్తుల సహకారంపై ఒప్పందాలు ఇరు దేశాలకు ప్రయోజనకరంగా ఉంటాయని ఆశిస్తున్నట్లు తెలిపారు.

భారత్, చిలీల మధ్య ఎన్నో సాంస్కృతిక సారూప్యతలు ఉన్నాయని పేర్కొన్నారు. సమకాలీన సవాళ్లను సమర్థవంతంగా పరిష్కరించడానికి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి , ఇతర ప్రపంచ సంస్థలలో సంస్కరణలు అవసరమని భావిస్తున్నామని.. అంతర్జాతీయ ఉద్రిక్తతలు, వివాదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవడానికి పిలుపునిచ్చామని తెలిపారు.

గాబ్రియేల్ మాట్లాడుతూ భారత్ పర్యటన ద్వారా ఇరుదేశాల మధ్య బంధాలు మరింత బలోపేతం అయ్యే అవకాశం ఉందని అన్నారు. పరస్పరం సాంస్కృతిక సహకారం అందించుకుంటామని అన్నారు. 'షూట్ ఇన్ చిలీ' ప్రోగ్రాం ద్వారా భారత చిత్రపరిశ్రమతో కలిసి పని చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఐదు రోజుల పర్యటన నిమిత్తం మంగళవారం దిల్లీకి వచ్చిన చిలీ అధ్యక్షుడు రాజ్ ఘాట్ వద్ద మహాత్మా గాంధీకి నివాళు లర్పించారు. అనంతరం హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని మోదీతో చర్చల్లో పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా ఆయన ఆగ్రా, ముంబయి, బెంగళూరుకు వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏర్పాటు చేయనున్న విందులో చిలీ అధ్యక్షుడు పాల్గొననున్నట్లు సమాచారం.

## ఏప్రిల్ నెలాఖరు నాటికి భాజపాకు కొత్త సారథి?



దిల్లీ: భాజపా నూతన సారథి ఎన్నికకు ఆ పార్టీ ముమ్మర కసరత్తు చేస్తోంది. ఇప్పటికే పలు కారణాలతో ఎన్నిక ఆలస్యం కావడంతో.. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ముగిసిన వెంటనే ఈ ప్రక్రియ ప్రారంభించనున్నట్లు సమాచారం. వచ్చే వారం రోజుల్లో ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పశ్చిమబెంగాల్ సహా పలు రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షుల పేర్లను ప్రకటించే అకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 19రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను ప్రకటించాక పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక మొదలుపెట్టేలా కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఇప్పటికే 13 రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి చేసి అధ్యక్షుల పేర్లను ఖరారు చేసిన భాజపా అధిష్ఠానం.. మిగతా రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో సాధ్యమైనంత త్వరగా పార్టీ చీఫ్‌ల ఎన్నికను పూర్తి చేసేందుకు కృషిచేస్తోంది.భాజపా సంస్థాగత ఎన్నికలు ప్రతి మూడేళ్లకోసారి జరుగుతుంటాయి. ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా 2019నుంచి ఆ పదవిలో కొనసాగుతున్నారు. ఆయన రెండో టర్మ్ 2024 జూన్‌తో ముగిసినప్పటికీ.. ప్రస్తుతం ఆయన కేంద్రమంత్రిగా, పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతల్లో కొనసాగుతున్నారు. భాజపా నూతన అధ్యక్షుడి ఎన్నిక చేపట్టాలంటే.. 50శాతం రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తికావడం తప్పనిసరి. దీనికిముందు బూత్, మండల, జిల్లా స్థాయిలకు ఎన్నికలు నిర్వహించాలి. అయితే, ఇప్పటికే ఈ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ హరియాణా, జార?ండ్, మహారాష్ట్ర, దిల్లీ వంటి కీలక రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు, ఆ తర్వాత పార్లమెంటు సమావేశాలు ఉండటంతో జాప్యం చోటుచేసుకుంది. మరోవైపు, భాజపా కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవడం అంత సులభమేమీకాదు. అనేక సామాజిక, రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టాల్సి ఉండటంతో కమలనాథులు.. ఈ కీలక పదవికి సరైన వ్యక్తిని ఎంపిక చేసే దిశగా ముమ్మర కసరత్తు చేస్తున్నారు.

# టారిఫ్ భయాలు.. సెన్సెక్స్ 1400 పాయింట్లు పతనం

మొదటి పేజీ తరువాయి

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అమెరికా ప్రతీకార సుంకాల భయాలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ముఖ్యంగా ఐటీ, బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాల ఒత్తిడితో సూచీలు భారీగా కుదేలయ్యాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ ఏకంగా 1400 పాయింట్లకు పైగా క్షీణించగా. నిఫ్టీ 23,200 మార్క్ దిగువకు చేరింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.3.5 లక్షల కోట్లు క్షీణించి రూ.409 లక్షల కోట్లకు పరిమితమైంది.సెన్సెక్స్ ఉదయం 76,882.58 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 77,414.92) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 75,912.18 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1390.41 పాయింట్ల నష్టంతో 76,024.51 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 353.65 పాయింట్ల నష్టంతో 23,165 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, జొమాటో మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 75.12 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3160 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

### మార్కెట్ల పతనానికి కారణాలు ఇవే..

ప్రతీకార టారిఫ్‌లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 2న తుది నిర్ణయాన్ని ప్రకటించనున్న నేపథ్యంలో సూచీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి.దేశీయ ఐటీ కంపెనీలకు అమెరికా నుంచే ప్రధానంగా ఆదాయం వస్తుంది. అలాంటిది అమెరికాలో ఐటీకి ఆశించిన మేర డిమాండ్ ఉండకపోవచ్చన అంచనాలతో ఐటీ స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా ఇన్ఫోసిస్, ఎల్‌అండ్‌టీ, హెచ్‌సీఎల్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఇటీవల 70 డాలర్ల వద్ద ట్రేడయిన బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర మళ్లీ 75 డాలర్ల స్థాయికి చేరింది. భారత్ చమురును ప్రధానంగా దిగుమతి చేసుకొనే దేశం కావడంతో మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.ఇటీవల దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా 8 సెషన్లలో దాదాపు 5 శాతానికి పైగా పెరిగాయి. మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం కూడా మరో కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి.వొడాఫోన్ ఐడియా షేర్లు 20 శాతం జంప్ వొడాఫోన్ ఐడియాలో వాటాను పెంచకునేందుకు ప్రభుత్వం అనుమతించడంతో ఆ టెలికాం కంపెనీ షేర్లు నేడు 20 శాతం మేర రాణించాయి. స్పెక్ట్రమ్ కోసం వొడాఫోన్ ఐడియా చెల్లించాల్సిన మొత్తానికి సంబంధించి తాజాగా ఈక్విటీ షేర్లను ప్రభుత్వానికి కేటాయిస్తున్నట్లు సంస్థ తెలిపింది. వొడాఫోన్ ఐడియాలో ప్రభుత్వానికి 22.6% వాటా ఉండగా.. అది తాజాగా 49 శాతానికి పెరిగింది. ఈ నేపథ్యంలో వొడాఫోన్ ఐడియా షేర్లు ఎన్‌ఎస్‌ఈలో రూ.1.37 శాతం లాభంతో 8.17 వద్ద (20.15 శాతం) ముగిశాయి.

# కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం.. మంత్రులతో చర్చించిన సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

కంచ గచ్చిబౌలి భూముల వివాదం నేపథ్యంలో హెచ్‌సీయూ వద్ద మంగళవారం ఉద్రిక్తత నెలకొంది. ఆ భూములను పరిరక్షించాలంటూ పెద్ద ఎత్తున విద్యార్థులు ఆందోళనకు దిగారు. హెచ్‌సీయూ మెయిన్ గేట్ వద్దకు చేరుకుని నిరసన తెలిపారు. హెచ్‌సీయూని సందర్శించేందుకు బయల్దేరిన భాజపా నేతలను సైతం పోలీసులు అడ్డుకున్నారు. హెచ్‌సీయూ సందర్శనకు అనుమతి లేదంటూ పోలీసులు వారిని అరెస్టు చేశారు.

హైకోర్టులో వట ఫౌండేషన్ పిల్..కంచ గచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిల్ దాఖలైంది. జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలంటూ వట ఫౌండేషన్ ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. అత్యవసర విచారణకు స్వీకరించాలని ఫౌండేషన్ తరఫు న్యాయవాది కోరారు. దీనిపై బుధవారం విచారణ చేపడతామని హైకోర్టు తెలిపింది.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

మొదటి పేజీ తరువాయి

వడ్ల కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకొస్తే మద్దతు ధర వస్తుందని తెలిపారు. తూకంలో మోసం లేకుండా, డబ్బుల పేమెంట్ విషయంలో కూడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 'గతంలో ఓ ఆసామి మా గ్రారుగుతుందో తెలియక ఆగమాగం అవుతున్నాయి. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. పెద్ద సంఖ్యలో అర్ధరాత్రి మోహరించిన బుల్డోజర్లతో నెమళ్లు అరుపులతో అటవీ ప్రాంతం దద్దరిల్లింది. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. కంచె గౌచ్చిబౌలిలోని హెచ్‌సీయూ సమీపంలో ఉన్న 400 ఎకరాల భూమిని ఇటీవల కాంగ్రెస్ అమ్మేయాలని కాంగ్రెస్ సర్కారు నిర్ణయించింది. ఆ స్థలాన్ని చదును చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ఈ క్రమంలోనే పెద్ద ఎత్తున బుల్డోజర్లను మోహరించారు. చదును చేయడాన్ని విద్యార్థులు అడ్డుకున్నారు. ఆ భూమి యూనివర్సిటీదేనని పేర్కొంటున్నారు. ప్రకృతి విధ్వంసాన్ని ఆపాలని.. అక్కడ ఉంటున్న జీవరాశిని కాపాడాలని విద్యార్థులతో పాటు పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

## పేదల ఇండ్ల కూల్చివేతకు వెళ్లిన బుల్డోజర్లు

మొదటి పేజీ తరువాయి

అప్పుడు మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లు కూల్చిన రేవంత్, ఇప్పుడు హెచ్‌సీయూ భూములపై పడ్డాడని ఆయన పాలనలో కేవలం బుల్డోజర్లు తప్ప ఏమి కనిపించడం లేదని మాజీమంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. రాష్ట్ర పరిస్థితి చూస్తుంటే అసలు కాంగ్రెస్‌కు ఎందుకు పాలన అప్పగించామంటూ అన్నివర్గాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని విమర్శించారు. తొలుత పర్యావరణ పరిరక్షణ పేరుతో చాలా మంది పేదల ఇండ్లను కూల్చివేశారని మండిపడ్డారు. ఆ తర్వాత అభివృద్ధి పేరుతో గిరిజన గ్రామాలను వెంబడించారని.. బంజరు భూములు, బల్లులు కూడా గుడ్లు పెట్టవు అన్నారని.. ఇప్పుడు మీరు జంతువుల గూళ్ళను వెంటాడి సామూహిక హత్యలు చేస్తారంటూ మండిపడ్డారు. విధ్వంసం మీ ఏకైక నినాదం! మీ ఖజానాను దాఖలు చేయడమే ఏకైక నినాదం.. నేను మిమ్మల్ని అడుగుతున్నాను రేవంత్ రెడ్డి.. మీ బుల్డోజర్లు వారాంతంలో, రాత్రిపూట ఎందుకు నిరంతరాయంగా పనిచేశాయి.. మీరు కోర్టుకు ఎందుకు భయపడుతున్నారు? మీరు ఏమి దాచారు? అంటూ తీవ్రస్థాయిలో స్పందించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో హెచ్‌సీయూ భూముల్లో బుల్డోజర్లు చదును చేస్తుండడంతో అక్కడి అటవీ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో జింకలు అక్కడ ఏం జరుగుతుందో తెలియక ఆగమాగం అవుతున్నాయి. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. పెద్ద సంఖ్యలో అర్ధరాత్రి మోహరించిన బుల్డోజర్లతో నెమళ్లు అరుపులతో అటవీ ప్రాంతం దద్దరిల్లింది. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. కంచె గౌచ్చిబౌలిలోని హెచ్‌సీయూ సమీపంలో ఉన్న 400 ఎకరాల భూమిని ఇటీవల కాంగ్రెస్ అమ్మేయాలని కాంగ్రెస్ సర్కారు నిర్ణయించింది. ఆ స్థలాన్ని చదును చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ఈ క్రమంలోనే పెద్ద ఎత్తున బుల్డోజర్లను మోహరించారు. చదును చేయడాన్ని విద్యార్థులు అడ్డుకున్నారు. ఆ భూమి యూనివర్సిటీదేనని పేర్కొంటున్నారు. ప్రకృతి విధ్వంసాన్ని ఆపాలని.. అక్కడ ఉంటున్న జీవరాశిని కాపాడాలని విద్యార్థులతో పాటు పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. యూనివర్సిటీ లోపలికి వెళ్లేందుకు బీజేవైఎం, ఏబీవీపీ, వామపక్షాల నేతలు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. దాంతో రేవంత్ సర్కారుపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# విదేశీ యువతిపై అత్యాచారం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌లో ఎయిర్‌పోర్టుకు వెళ్తున్న యువతికి లిఫ్ట్ ఇస్తానని చెప్పి ముగ్గురు యువకులు కార్‌లో ఎక్కించుకున్నారు. అనంతరం మీర్‌పేట్ దగ్గరలోని మందమల్లమ్మ దగ్గర.. సదరు యువతిని కారులో ఎక్కించుకుని తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం ఆ జర్మనీ యువతి పహాడీ షరీఫ్ పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. మీర్‌పేట్ దగ్గర లిఫ్ట్ ఇస్తామని చెప్పి వాళ్లు కార్ ఎక్కించుకున్నట్టు ఆమె కంప్లైంట్లో వివరించింది. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితుల్ని గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే ఒక నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. బాధితురాలు విదేశీ యువతి కావడంతో కేసును మరింత సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బాధిత యువతిని వైద్య పరీక్షల కోసం హాస్పటల్‌కు తరలించారు పోలీసులు.

## కాంగ్రెస్ అధిష్టానానికి సీనియర్ నేత జానారెడ్డి లేఖ

మొదటి పేజీ తరువాయి

కేబినెట్‌లో ఆరు ఖాళీలు ఉండగా.. ప్రస్తుతం నాలుగు స్థానాలను భర్తీ చేయాలని హైకమాండ్ భావిస్తున్నట్టు కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ నాలుగు కోసం సుదర్శన్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, ఆది శ్రీనివాస్, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి పోటీపడుతున్నారనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. ఒకవేళ ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల వారికి అవకాశం ఇస్తే.. మల్ రెడ్డి రంగారెడ్డికి ఛాన్స్



ఉంటుందని.. అదే జరిగితే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అవకాశం ఉండకపోవచ్చనే టాక్ ఉంది. అయితే అనేక సామాజిక, రాజకీయ కోణాల్లో లెక్కలు వేసుకున్న తరువాత కేబినెట్ విస్తరణ ఉంటుంది.. కాబట్టి తుది జాబితాలో ఎవరికి అవకాశం ఉంటుందో చెప్పడం కష్టమే అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# వార్షిక లక్ష్యం సాధించిన ఓసీ1 ఉద్యోగులకు అభినందనలు

**కరపత్రం రామగిరి ప్రతినిది ఏప్రిల్ 01.**




గని ఉద్యోగులందరికీ స్పెషల్ ఇన్సెంటివ్ తో ప్రోత్సాహన్ని అందించాలి -గడ్డం తిరుపతి యాదవ్,ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి సింగరేణి ఆర్జి్త్రి ఏరియా ఓసి1 గని 2024-25 బొగ్గు ఉత్పత్తి వార్షిక లక్ష్యం సాధించినందుకు ఉద్యోగులందరికీ అభినందనలు తెలిపారు.సైట్ ఆఫీస్ లో నిర్వహించిన సమావేశంలో మొదట పదవీ విరమణ పొందుతున్న శివనంధను ఘనంగా యాజమాన్యంతో పాటు తోటి ఉద్యోగులు సన్మానించారు.వేసవి తాపంకు ఉద్యోగులకు అందించే మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ ప్రారంభించారు.ఈ సందర్భంగా పాల్గొన్న ఐఎన్టీయూసీ ఆర్జి3 ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డితో పాటు పాల్గొన్న కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ గనిలో ప్రతికూల పరిస్థితులు ఎదురైనా, ఏక్విప్మెంట్ మరమ్మతులతో సతాయించినా,ఫైరు సీముల నుండి బొగ్గు వెలికితీతలో శ్రమించి రక్షణతో కూడిన వార్షిక లక్ష్యం 35 లక్షల కోల్ టార్గెట్ సాధించిన ఓసి ఉద్యోగులందరికీ అభినందనలతో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. లక్ష్యాన్ని చేదించిన ఉద్యోగులకు యాజమాన్య పరంగా స్పెషల్ ఇన్సెంటివ్ తో ప్రోత్సాహన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గని ప్రాజెక్టు అధికారి జె.రాజశేఖర్, అధికారులు కోటయ్య,కోట రమేష్,రఘువరణ్, నాయకులు డీటీరావు,ప్రభాకర్ రెడ్డి,హరికిషన్, బుగ్గాజీ,నరేష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఓగా పదోన్నతి పొందిన డా.కిరణ్ రాజ్ కుమార్ కు సన్మానం



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

సింగరేణిలోని కీలకమైన పోస్ట్ సిఎంఓ, కార్పొరేట్ మెయిన్ హాస్పిటల్, కొత్తగూడెం పదోన్నతి పొందిన సందర్భంగా డా. కిరణ్ రాజ్ కుమార్ ని జిఎం కార్యాలయం నందు అర్జీ.1 జిఎం డి.లలిత్ కుమార్, ఏరియా అధికారులు వారిని ఘనంగా శాలువాతో సత్కరించి, వారికి చిరు జ్ఞాపకం అందించారు. సింగరేణిలోనే కీలకమైన చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా పదోన్నతి పొందడం చాలా గొప్ప అవకాశం అని జిఎం తెలిపారు. అదే విధంగా డి.రమేష్, మేనేజర్ పదోన్నతిపై వెళుతున్న సందర్భంగా వారిని కూడా సన్మానించి రిలివింగ్ అర్డర్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం గోపాల్ సింగ్,పిఓ చంద్ర శేఖర్, డి.జి.ఎం పర్సనల్ కిరణ్ బాబు, ఏరియా ఇంజనీరు దాసరి వెంకటేశ్వర్ రావు, ఇతర అధికారులు శివ నారాయణ, సాయి ప్రసాద్, ఆంజనేయ ప్రసాద్, జితేందర్ సింగ్, ధన లక్ష్మి బాయి, రవీందర్ రెడ్డి, బీమా, బ్రహ్మాజీ, వరప్రసాద్, లక్ష్మి రాజం, కుమార స్వామి, శ్రావణ్ కుమార్, హనుమంత రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో తెలంగాణ నాయకుల మద్దతు... పార్లమెంట్ లో బిల్లును ఆమోదం చేయాలి..

**సంజయ్ కుమార్..**

**కరపత్రం శంకరపట్నం ఏప్రిల్ 1**




బీసీ ఆజాది జేఏసీ ఆధ్వర్యంలో జక్కని సంజయ్ కుమార్ నేత చేపట్టిన సత్యాగ్రహ దీక్ష కు తెలంగాణ నేతలు మద్దతు పలికారు. మంగళవారం ఢిల్లీ వేదికగా జంతర్ మంతర్ వద్ద సంజయ్ కుమార్ చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు తెలంగాణ నేతలు హాజరై మద్దతు పలికినట్లు సంజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన రెండు బిల్లులను కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టి వెంటనే ఆమోదించాలని, ఆమోదించిన బిల్లులను రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని, దేశ వ్యాప్తంగా చేపట్టే జన గణనలో కుల గణన చేపట్టాలని బీసీ ఆజాది జేఏసీ ఆధ్వర్యంలో జక్కని సంజయ్ కుమార్ నేత అధ్యక్షతన జంతర్ మంతర్ వద్ద సత్యాగ్రహ దీక్ష చేపట్టడం జరిగింది, ఈ కార్యక్రమం లో హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు. బీపీ మండల్ మనుమడు, ప్రొఫెసర్ సూరజ్ మండల్ మాట్లాడుతూ స్వాతంత్ర భారతదేశంలో బీసీలను అగ్రవర్ణ పాలకులు అన్ని రంగాలలో అణచివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరూ అడగకముందే అగ్రవర్ణాలలోని పేదలకు మోదీ ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్లను కల్పించారని విమర్శించారు. ఓబీసీలకు జనాభా ప్రతిపాదికగా దేశవ్యాప్తంగా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన బీసీ బిల్లులను కేంద్రప్రభుత్వం వెంటనే పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. బీసీల హక్కుల సాధన కోసం దేశవ్యాప్త పోరాటాన్ని ముమ్మరం చేస్తామన్నారు.సీపీఐ ఎంఎల్ లిబరేషన్ ఎంపీ రాజారాం సింగ్ మాట్లాడుతూ జక్కని సంజయ్ ఆధ్వర్యంలో చేస్తున్న దీక్షకు తమ పూర్తి మద్దతును ప్రకటించారు, దేశంలో సగానికి పైగా ఉన్న బీసీలు విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారని వారికి తగిన ప్రాతినిధ్యం దక్కలంటే జనాభా లెక్కలు తేలాలని, బీసీల గణన తప్పకుండా జరగాలని, దానికోసం తమ పార్టీ పోరాటం చేస్తుందని, తాను పార్లమెంట్లోనూ ప్రస్తావిస్తానన్నారు.మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ బీసీ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని, దేశవ్యాప్తంగా కుల గణన చేయాలని అన్నారు. మ్మెల్సీ బస్వరాజ్ సారయ్య మాట్లాడుతూ బీసీ గణన కోసం తమ మద్దతు ఉంటుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జాతీయ కోఆర్డినేటర్ మనోజ్ కుమార్,వినోద్ పవార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కుల గణన కోసం జరిగే పోరాటంలో తమ పాత్ర కచ్చితంగా ఉంటుందని ప్రకటించారు.సిపిఐ పార్టీ ఢిల్లీ కార్యదర్శిలు శంకర్ లాల్, కేహేర్ సింగ్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి అభివృద్ధి దేశ అభివృద్ధి అవుతుందని, దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే బీసీలు అభివృద్ధి చెందాలని బీసీల అభివృద్ధి కోసం హక్కులు కావాలని హక్కులు కావాలంటే లెక్కలు తేలాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేషనల్ ఓబీసీ ఇంటలెక్షన్ ఫారం అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేంద్ర గౌడ్ ,ఆల్ ఇండియా ఓబిసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు కిరణ్ కుమార్, చాపర్తి కుమార్, డా. పరికీపండ్ల అశోక్, సతీష్ పటేల్, కొంగర నరహరి తదితర వందలాదిమంది అభిమానులు పాల్గొన్నారు.

# సన్నబియ్యంలో రాష్ట్ర వాటా ఎంత.. కేంద్ర ప్రభుత్వ వాటా ఎంత..

**- కాంగ్రెస్ నాయకులు దమ్ముంటే రేషన్ షాపుల వద్ద ప్రకటించాలి...**

**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి డిమాండ్...**

**కరపత్రం శంకరపట్నం ఏప్రిల్ 1**



రాష్ట్ర ప్రభుత్వం సన్నబియమిస్తుందని రేషన్ షాపుల వద్దకు వెళ్ళి, గొప్పలకు పోయి డబ్బా కొట్టుకుంటున్న, కాంగ్రెస్ నాయకులు దమ్ముంటే అట్టి సన్నబియ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చు భరిస్తుందో కూడా ప్రజలకు చెప్పాలని, బిజేపి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఇస్తున్న ఆరు కిలోల బియ్యం లో ఐదు కిలోల బియ్యం ఖర్చు కేంద్ర ప్రభుత్వమే ఒక కిలోకు 40 రూపాయలు చొప్పున భరిస్తూ దేశంలోని పేద ప్రజల ఆకలి తీర్చేందుకు కరోణా సమయం నుండి ఒక వ్యక్తికి 5 కిలోల చొప్పున ఉచితంగా రేషన్ బియ్యం పంపిణీ చేస్తుందని, కేవలం ఒక కిలో బియ్యం మాత్రమే ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వారి నాయకులు ఈరోజు రేషన్ షాపుల వద్ద కాంగ్రెస్ నాయకుల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి సంబరాలు జరపడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. రేషన్ బియ్యం లో రాష్ట్ర ప్రభుత్వం వాటా ఎంతో కేంద్ర ప్రభుత్వ వాటా ఎంతో చర్చించుటకు కాంగ్రెస్ సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు. అబద్దాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ అదే అబద్ధాలతో ప్రభుత్వాన్ని నడిపిస్తుందనే విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని, కాంగ్రెస్ నాయకుల ఆగడాలపై ప్రజలు తిరుగబడె రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన జోస్యం చెప్పారు. రేషన్ షాపుల వద్ద రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వ పెద్దల ఫోటోలు కూడా ఏర్పాటు చేయాలని లేకుంటే తామే ఏర్పాటు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# రూ.510 కోట్ల ఆదాయాన్ని సంపాదించుకున్న ఆర్ఎఫ్సీఎల్

**- కార్య నిర్వహణ అధికారి ఉదయ్ రాజహంస**

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**





రామగుండం ఫెర్టిలైజర్స్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్సీఎల్) రూ.510 కోట్ల ఆదాయాన్ని సంపాదించుకుందనీ ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఉదయ్ రాజహంస తెలిపారు. ఆర్ఎఫ్సీఎల్ దేశంలో వ్యవసాయోత్పత్తిని పెంచడం కోసం రైతులకు సరసమైన ధరలకు తగినంత, సకాలంలో యూరియాను అందించడానికి మేక్ ఇన్ ఇండియా చొరవతో భారత ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్, ఇది పౌరులందరికీ ఆహార భద్రత కల్పించే దిశగా భారతదేశాన్ని తీసుకెళ్లడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఆర్ఎఫ్సీఎల్ తన వాణిజ్య ఉత్పత్తిని 22 మార్చి 2021న ప్రారంభించి, 12 నవంబర్ 2022న భారత ప్రధానమంత్రి ద్వారా దేశానికి అంకితం చేయబడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-2025లో ఆర్ఎఫ్సీఎల్ తెలంగాణ మరియు పొరుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు 11.95 లక్షల మెట్రిక్ టన్నుల వేప పూతతో కూడిన యూరియాను పంపింది. ఇందులో తెలంగాణకు 468954.76 ఎంటీ, ఆంధ్రప్రదేశ్కు 178363.39 ఎంటీ, కర్ణాటకకు 191288.07 ఎంటీ, మహారాష్ట్రకు 82986.39 ఎంటీ, ఛత్తీస్గఢ్కు 60640.38 ఎంటీ, తమిళనాడుకు 101520.99 ఎంటీ, మధ్యప్రదేశ్కు 111167.19 ఎంటీ యూరియా సరఫరా చేసింది. ఎరువుల ఉత్పత్తిలో, తెలంగాణ మరియు పొరుగు రాష్ట్రాలకు సమయానుకూలంగా, తగినంత యూరియాను అందించడంలో ఆర్ఎఫ్సీఎల్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. భవిష్యత్తులో కర్మాగారం ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. ఆర్ఎఫ్సీఎల్ కర్మాగారం 2024-25 ఆర్థిక సంవత్సరంలో (ఏప్రిల్ 2024 - మార్చి 2025) సుమారుగా రూ.510 కోట్ల ఆదాయాన్ని సంపాదించుకుంది. ఈ సందర్భంగా సంస్థ పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యాన్ని , 1194921.17 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించటంలో కీలకపాత్ర పోషించిన కార్మికులు, ఉద్యోగులు, అధికారులకు ఆర్ఎఫ్సీఎల్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఉదయ్ రాజహంస అభినందనలు తెలిపారు. అలాగే సంస్థకు మద్దతుగా ఉన్న రాష్ట్ర, జిల్లా యంత్రాంగానికి, కేంద్ర ఎరువులు, రసాయానాలు మంత్రిత్వ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చరిత్రలో నిలిచిపోయే పథకం సన్నబియ్యం పంపిణీ పథకం..ప్రణవ్

**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట ఏప్రిల్ 1**

**- పేదవాడి కడుపు నింపడానికై సన్నబియ్యం పథకం.**

**- సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ టాప్.**



వరి వేస్తే ఉరి అని చెప్పిన మాటల నుండి పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టే స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో తీసుకువచ్చామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం నాడు ఇళ్ళందకుంట మండల పరిధిలోని టేకుర్తి,రాచపల్లి,సిరిసేడు గ్రామాల్లో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలకు ఉచిత సన్న బియ్యం పథకాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే విధంగా సన్నబియ్యం పథకాన్ని రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ వేదికగా ప్రారంభించారని,ధనిక,పేద తేడాలేకుండా ప్రతి రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారుడికి సన్న బియ్యాన్ని అందజేస్తామని అన్నారు.పేదల కోసం ఏ ప్రభుత్వం చేయని మంచి పనిని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాత్రమే చేశామని అన్నారు.మన దగ్గర పండిన పంటను ఇతర దేశాలకు సైతం ఎగుమతి చేయడం శుభసూచకమని,భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు.సన్న బియ్యం లాంటి పథకాన్ని అమలు చేసినందుకు సిఎం రేవంత్ రెడ్డి,సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హుజురాబాద్ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కార్యకర్త కుటుంబానికి పరామర్శ..ఇళ్ళందకుంట మండల పరిధిలోని సిరిసేడు గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త మర్రి తిరుపతి రెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తూ మరణించగా వారి కుటుంబాన్ని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ పరామర్శించారు.ధైర్యంగా ఉండాలని,వారి కుటుంబానికి భరోసా కల్పించి అండగా ఉంటామని అన్నారు.

# ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి...

**- శంకరపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ...**

**- అభినందించిన కలెక్టర్ పమేలా సత్పతి...**

**- వైద్యాధికారి శ్రావణ్ కుమార్..**

**కరపత్రం శంకరపట్నం ఏప్రిల్ 1**




ప్రభుత్వ వైద్యశాల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని, కలెక్టర్ ప్రోత్సాహంతో ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో సుఖ ప్రసవం, నార్మల్ డెలివరీ చేయడం జరుగుతుందని మండల వైద్యాధికారి గొట్టే శ్రావణ్ కుమార్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వైద్య అధికారి శ్రావణ్ కుమార్ మాట్లాడారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశం మేరకు ప్రభుత్వ ఆసుపత్రులలో నార్మల్ డెలివరీ కి మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని, అందులో భాగంగా కలెక్టర్ సత్పతి అందించే ప్రోత్సాహంతో మంగళవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తాడికల్ గ్రామానికి చెందిన చిన్న కంటి అనూష అనే గృహినికి డాక్టర్ మహేశ్వరి బృందం చే నార్మల్ డెలివరీ ని మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో నిర్వహించడం జరిగిందని, సుఖ ప్రసవ ద్వారా అనూష పండంటి బిడ్డకు జన్మనిచ్చిందని, తల్లి బిడ్డ క్షేమంగా ఆరోగ్యవంతంగా ఉన్నట్లు పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ వైద్యశాల సేవలను వినియోగించుకొని, ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందుతూ, సుఖ ప్రసవం ద్వారా పండంటి మగ బిడ్డలకు జన్మనివ్వాలని కోరారు. ప్రభుత్వ వైద్యశాలలో ప్రభుత్వము కార్పొరేట్ వైద్య సేవలను ఏర్పాటు చేసిందని, ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోకుండా మండల ప్రజలు ప్రభుత్వ వైద్యశాల సేవలను వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రావణి, సూపర్వైజర్ సరోజినీ దేవి, ఏఎన్ఎం సరస్వతి, వినోద, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మకానికి పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**– ఖండించిన జమ్మికుంట మాజీ జెడ్పీటిసి శ్రీరామ్ శ్యామ్**

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఏప్రిల్ 1**

జమ్మికుంట పట్టణంలో పత్రిక మిత్రుల సమావేశంలో , హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మకానికి పెట్టడం అత్యంత దౌర్భాగ్య చర్యను జమ్మికుంట మాజీ జడ్పీటిసి డాక్టర్.శ్రీరామ్ శ్యామ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో విశ్వవిద్యాయాలు క్రియాశీలక పాత్ర పోషించేయని వారు గుర్తు చేశారు విశ్వవిద్యాలయ విద్యార్థుల పోరాటాల మూలంగానే తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని వారి సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత యువతకు నిరుద్యోగులకు ,ఉద్యోగాలు వస్తాయని ఎంతగానో ఆశించారని వారు గుర్తు చేశారు, కానీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములు, విశ్వవిద్యాలయ భూములను అమ్మి వాటిని సొమ్ము చేసుకుని ప్రజాపాలన చేయడం అత్యంత దౌర్భాగ్యమని



వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈరోజు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మడమే కాకుండా రాబోయే రోజులలో అన్ని జిల్లాల్లోని విశ్వవిద్యాల భూములను, ఇంటర్,డిగ్రీ కళాశాలకు చెందిన ప్రభుత్వ భూములు కూడా అమ్మడానికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వెనకాడదని వారి సందర్భంగా ఎద్దేవా చేయడం జరిగింది.

ఇప్పటికైనా రేవంత్ రెడ్డి పాలన ప్రజా సమస్యలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపైన దృష్టి సారించాలని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. యూనివర్సిటీ భూమిలో జోలికి పోతే ఎంత పెద్ద నాయకుడైనా భూస్థాపితం కావాల్సిందని వారు హెచ్చరిక చేయడం జరిగింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నూతన విద్యా విధానం పాలసీ అనుకుంటూనే విద్యా వ్యవస్థను నాశనం చేయడానికి మరో పక్క ఆలోచిస్తున్నాడని వారి సందర్భంగా గుర్తు చేశారు. విశ్వవిద్యాలయాలలో బోధన, బోధనేతర సిబ్బంది నియమించకుండా విశ్వవిద్యాలయాల పైన రాష్ట్ర ప్రభుత్వం ముసలి కన్నీరు కారుస్తుందని వారు ఎద్దేవా చేశారు. విద్యార్థులమైన లాటిచార్జ్ చేయడం వారిపై కేసులు నమోదు చేయడం మూలంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెడ్డ పేరు తప్ప ప్రజల్లో మంచి పేరు రాదని వారి సందర్భంగా గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీలో అమలు చేయలేక ప్రజల విశ్వాసం కోల్పోయారని ఈ సందర్భంగా వారు గుర్తు చేయడం జరిగింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను యూనివర్సిటీకే కేటాయించాలని,మాజీ జెడ్పీటిసి డాక్టర్.శ్రీరామ్ శ్యామ్ డిమాండ్ చేయడం జరిగింది.

# పదోన్నతిపై వెళుతున్న ఎస్వోటుజియం రఘుపతికి ఆత్మీయ సన్మానం



**కరపత్రం రామగిరి ప్రతినిధి ఏప్రిల్ 01**

మంగళవారం జి.యం. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో రామగుండం–3 ఏరియాలో ఎస్వోటుజియం గా విధులు నిర్వహిస్తూ, కార్పోరేట్ కార్యాలయం హెచ్.ఆర్.డి. విభాగం జనరల్ మేనేజర్ గా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న గుంజపడుగు రఘుపతి ని రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావుతో పాటు వివిధ గనులు, విభాగాధిపతులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండం–3 ఏరియాలో సుమారు 4 సంవత్సరాల పాటు విధేయతతో, అంకిత భావంతో ఎస్వోటుజియంగా వారు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. కార్పోరేట్ హెచ్.ఆర్.డి విభాగం జనరల్ మేనేజర్ గా పదోన్నతి పొందినందుకు గాను వారికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఎజిఎం పి.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, అధికారులు బి.వి.సత్యనారాయణ, రాజేంద్ర కుమార్, పి.రాజారెడ్డి, డి.జనార్ధనరెడ్డి, బి.సుదర్శనం, ధూప్ సింగ్, నాగేశ్వరరావు, ఉదయ్ భాస్కర్, చంద్రశేఖర్, కళ్యాణ్ చక్రవర్తి, కోల శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ ద్వారా పేద కుటుంబంలో ప్రతి రోజూ పండుగే..ప్రణవ్.

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ నియోజకవర్గం ఏప్రిల్ 1**

- పేదవాడి కడుపు నింపడానికై సన్నబియ్యం పథకం...
- పేదవాడి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి.
- త్వరలోనే రేషన్ కార్డుల పంపిణీ.







తెలంగాణ రాష్ట్రంలో పండిన సన్నబియ్యం ఇతర దేశాలకు ఎగుమతి చేసే విధంగా వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం నాడు కమలాపూర్ మండల కేంద్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఏర్పాటు చేసిన నిరుపేదలకు ఉచిత సన్న బియ్యం పథకాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం లబ్దిదారులకు సన్న బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రాష్ట్ర వ్యాప్తంగా 17,263 రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని పేదలైన రేషన్ కార్డు లబ్దిదారులకు అందజేస్తామని,ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఉగాది రోజున నల్గొండ జిల్లా హుజూర్ నగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పౌరసరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారని అన్నారు.రైతులకు గిట్టుబాటు ధరతో పాటు సన్న వడ్లు పండించిన రైతులకు 500 బోనస్ ఇచ్చి ప్రోత్సహిస్తున్నామనీ,రాష్ట్రంలోని రైతులకు,వ్యవసాయానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారు.పదేళ్లుగా ఎదురుచూస్తున్న అర్హులైన వారికి త్వరలోనే రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు.రామాలయంలో పోస్టర్ ఆవిష్కరణ..సన్న బియ్యాన్ని ప్రారంభించిన అనంతరం కమలాపూర్ లోని రామాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ చేసారు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారిని కళ్యాణానికి రావాల్సిందిగా ఆహ్వానించారు.

# బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన ఎపిఎ జియం





బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ కొలిపాక నాగేశ్వర రావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ 2024–25 ఆర్థిక సంవత్సరానికి అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కు 5.20 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 4.10 లక్షల టన్నులు అనగా 79 శాతం ఉత్పత్తి తో పాటు 3.72 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందన్నారు. అలాగే మార్చి నెలలో నిర్దేశించిన 1.28 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.15 లక్షల టన్నులు అనగా 12 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, 0.03 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు.సింగరేణి సంస్థలో కొత్తగా బదిలీవర్కర్లు గా ఉద్యోగంలో చేరుతున్న వారు సంబధిత అధికారులు, సూపర్వైజర్లు, సీనియర్ ఉద్యోగుల సలహాలు,సూచనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోరారు.

# ఓసీపీ-1 లో పదవి విరమణ కార్యక్రమం

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**



ఓసీపీ–1 డ్రిల్ సెక్షన్లో ఇపిజిహెచ్ గా విధులు నిర్వహించి మంగళవారం పదవి విరమణ చేసిన గొర్ల సమ్మయ్య దంపతులను ఐఎన్టీయూసీ తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్జీ–3 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి హాజరై సమ్మయ్య గురించి మాట్లాడుతూ పని విషయంలో ఎంతో డెడికేషన్ వ్యక్తి అని అలాగే పార్టీ విషయంలో నిబద్ధతతో ఉండేవాడని సమ్మయ్య లాగా నిబద్ధత తో పనిచేసే వ్యక్తులు అరుదుగా ఉంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నానాపరేషన్ పిట్ సెక్రటరీ ఎనగందుల సదానందం, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ పివీ గౌడ్, అసిస్టెంట్ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ కుమారస్వామి, మహిళా బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ హేమలత, రమ్య, చుక్కయ్య, తాళ్ల రామస్వామి, మోసం ఆనంద్, వావిలాల స్వామి, దేవేందర్ రెడ్డి, బుచ్చి రాజం, ఈ.రామస్వామి, హరికృష్ణ, కొమ్ము ఓదెలు, బిక్షం, రాజమౌళి, కనకయ్య, దేవేందర్ రెడ్డి, దుర్గం కిషన్, లక్ష్మయ్య, తిరుపతి రెడ్డి, బొగ్గుల మల్లేష్, బయ్యారం శ్రీను తదితరులు పాల్గొని సమ్మయ్య దంపతులను ఘనంగా సన్మానించారు.

# ఆర్జీ-1 జిఎం కార్యాలయంలో ధన లక్ష్మి దేవి పూజ

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**



సింగరేణి సంస్థ ఆర్జీ–1 ఏరియా జనరల్ మేనేజర్ కార్యలయంలో 2025–26 ఆర్థిక సంవత్సరమును పురస్కరించుకోని ఫైనాన్స్, ఎకౌంట్స్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో ధన లక్ష్మి దేవి పూజను శాస్త్రోక్తముగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్జీ–1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్ హాజరయి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతు 2024–25 ఆర్థిక సంవత్సరమును ముగిసి నూతన ఆర్థిక సంవత్సరము 2025–26 గణాంకాలు ఏప్రిల్ నెలలో మొదలయి మార్చితో ముగుస్తాయని కనుక ప్రతి ఆర్థిక సంవత్సరము మొదటి రోజున ఈ విధంగా లక్ష్మి దేవి పూజ చేయడం అనావాయితిగా లక్ష్మి దేవి కృప కటాక్షాల కొరకు సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత పెంపొందించుకొని మంచి లాభాల బాటలో ముందుకెళ్లాలని ఫైనాన్స్, ఎకౌంట్స్ విభాగపు అధికారులందరు ప్రత్యేకంగా ఈ పూజలో పాల్గోని లక్ష్మి దేవి ఆశీస్సులు తీసుకుంటే ఈ ఆర్థిక సంవత్సరము అంతా మంచి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎం సేఫ్టీ అర్జీ రీజియన్ కె.హెచ్.ఎన్ గుప్తా, క్వాలిటీ జియం అర్జీ రీజియన్ భైధ్య, యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీరు దాసరి వెంకటేశ్వర్ రావు, డిజియం ఫైనాన్స్ ధనలక్ష్మి బాయి, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, అకౌంట్స్ అధికారులు క్రాంతి కుమార్, శ్రీహర్ష, రజిని ఇతర అధికారులు సాయి ప్రసాద్, రవీందర్ రెడ్డి, ఇందురి సత్యనారయణ, బీమా, రాజన్న, హనుమంత రావు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల పై పాలకులలకు చిత్తశుద్ధి లేదు.

**– ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు పొలాడి రామారావు.**

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 1**

కుల గణన ఆధారంగా రాష్ట్రం లో స్థానిక సంస్థల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీ లో ఆమోదించిన బిల్లుపై పాలకులకు చిత్తశుద్ధి లేదని, కేవలం రాజకీయ పబ్బం గడుపుకునే కంటి తుడుపు చర్యలు మాత్రమే నని ప్రజా సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పొలాడి రామా రావు ఆరోపించారు. మంగళవారం హుజురాబాద్ లో మీడియా ప్రతినిధులతో పోలాడి రామారావు మాట్లాడారు.బీసీల రిజర్వేషన్ల పై చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును రాష్ట్ర గవర్నర్ దగ్గర లా సెక్రటరీ, అడ్వకేట్ జనరల్ యితర న్యాయ నిపుణుల ద్వారా బలమైన డాక్యుమెంట్ తో ప్రభుత్వ పాలకులు వాదనలు వినిపించి గవర్నర్ ద్వారా ఆమోదింప జేస్తే ఇక్కడ బీసీ రిజర్వేషన్ల బిల్లు చట్ట రూపం దాల్చుదుందని ఈ చట్టం ద్వారా ముందుగా ఇక్కడ బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నోటిఫికేషన్ జారీ చేసి వెంటనే స్థానిక ఎన్నికలు నిర్వహించవచ్చని రామారావు అభిప్రాయ పడ్డారు. అలా కాకుండా అసెంబ్లీ ఆమోదించిన బిల్లును గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపుదామనే కాలయాపన తో కేంద్రం పై బూచీతో కుంటి సాకులు చూపడమేనని అన్నారు.గవర్నర్ ద్వారా ఆమోదింపజేసి ఇక్కడే చట్ట రూపం దాల్చిన



రిజర్వేషన్లను వెంటనే ఇక్కడ స్థానిక సంస్థల్లో కేవలం గ్రామీణ ప్రాంతాలలో కాకుండా, పట్టణ ప్రాంత ఎన్నికల్లో కూడా వెంటనే అమలు చేసి ప్రభుత్వ పాలకులు నిజాయితీ గా చిత్త శుద్ధి నిరూపించుకోవాలని పోలాడి రామారావు డిమాండ్ చేశారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలలో పాలన పడకేసిందని కేంద్ర ప్రభుత్వ నిధులు కూడా సకాలంలో స్తానిక ఎన్నికలు నిర్వహించనీ కారణంగా అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.గవర్నర్ దగ్గర వాదనలు వినిపించక పోతే ఆయన ద్వారా కేంద్రానికి ఇట్టి బిల్లు ఇప్పట్లో చేరడం అసాధ్యమని, ఆయన న్యాయ నిపుణులతో చర్చలు జరపకుండా బిల్లుపై నిర్ణయం తీసువాలంటే ఏళ్ల తరబడి కాలయాపన జరిగి కోల్డ్ స్టోరేజ్ లో మూలన పడడం ఖాయమని నిపుణులు అభిప్రాయపుతున్నారని రామారావు అన్నారు. ఇక్కడ గవర్నర్ ద్వారా ఆమోదించి చట్ట రూపం దాల్చిన తర్వాత బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తే ఎదురయ్యే ఇబ్బందుల పైఅవసరమైతే బలమైన డాక్యుమెంట్ల ద్వారా కోర్టుల్లో ప్రభుత్వం వాదించ వచ్చని అప్పటికే సమస్య పరిష్కారం కాకుంటే కేంద్ర ప్రభుత్వానికి పంపి బీ సీ రిజర్వేషన్ల అమలుకు డిమాండ్ చేయాలని రామారావు సూచించారు.దేశవ్యాప్తంగా 2011 లో నిర్వహించిన కుల గణన లెక్కలు కేంద్రం బయట పెట్టీ అట్టి కులగనణ ఆధారంగా దేశవ్యాప్తంగా బీసీ లకు రిజర్వేషన్లు కల్పిస్తూ ఆమోదించి చట్టం చేసి కేంద్ర ప్రభుత్వం నిజాయితీని చాటాలని పోలాడి రామారావు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ పై డిల్లీలో ఆందోళన చేస్తే సమంజసంగా ఉంటుందన్నారు.